గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ కె.సి.భాను

సివిల్ రివిజన్ పిటిషన్ సంఖ్య.65/2015

ఉత్తర్వు:

అదనపు సీనియర్ సివిల్ జడ్జి, తెనాలి, యొక్క ఒ.ఎస్.నెంబరు.58/2014 లోని మధ్యంతర దరఖాస్తు నెంబరు.487/2014లోజారీ చేసిన తేది.25-11-2014 నాటి ఉత్తర్వుకు వ్యతిరేకంగా, భారత రాజ్యాంగము, ఆర్టికల్ 227 క్రింద ఈ సివిల్ రివిజన్ పిటిషనుదాఖలైనది.

**2.** ప్రతివాది.నెంబరు.4-మైనరు తరపున, సంరక్షకుడిగా ప్రాతినిధ్యం వహిస్తూ, మైనరు యొక్క తండ్రి మరియు ప్రస్తుత పిటిషనరు భర్త, అసలు వాస్తవములను పేర్కొనకుండా వకాల్తా మరియు వ్రాతపూర్వక వాంగ్మూలము దాఖలు చేసినట్లు, ప్రతివాది-నెంబరు.4-మైనరు యొక్క ప్రయోజనాలు మరియు శ్రేయస్సు కాపాడుటకు ఆమె బద్దురాలని, పేర్కొనుచూ ప్రస్తుత ప్రతివాది నెంబరు.1గా దావలోమైనరుగా ఉన్న ప్రతివాది నెంబరు.4 యొక్క తల్లిగా, 1908 సివిల్ ప్రొసీజర్ కోడ్, ఆర్డర్-I రూల్ 10 (క్లుప్తంగా సి.పి.సి) మరియు ఆర్డర్ VI రూల్ 17 మరియు సెక్షన్ 151 సి.పి.సి. క్రింద, ప్రతివాది నెంబరు.4 యొక్క సన్నిహిత మిత్రురాలు మరియు సహజ సంరక్షకురాలిగా తనను చేర్చుకొననవలెనని కోరుతూ ఒక దరఖాస్తును వేసెను, అందువలన, మైనరు యొక్క హక్కులు కాపాడుటకు మరియు ప్రతివాది నెంబరు.4 తరపున అదనపు వ్రాతపూర్వక వాంగ్మూలముదాఖలు చేయుటకుదావాలో ఆమె హాజరు అవసరము.

**3.** ప్రతివాది నెం–4 కు ప్రాతినిధ్యం వహిస్తున్నది ప్రతివాది–నెం4–మైనరు యొక్క తండ్రి దావాలో మొదటి ప్రతివాదియని, మధ్యంతర దరఖాస్తులో ప్రస్తుత, రివిజన్ పిటిషనరు/ప్రతివాది నెం.1 వేసిన కౌంటరులో పేర్కొనెను. తండ్రిని విడుదల చేయకుండా ప్రస్తుత దరఖాస్తు నిర్వహింపబడజాలదని మరియు అందువలన దరఖాస్తును కొట్టివేయవలెననిప్రార్థించెను.

**4.** ప్రాజ్ఞులైన న్యాయమూర్తి, రికార్డులో ఉన్న సాక్ష్యములను పరిగణించుచూ తల్లి మైనరు యొక్క శ్రేయస్సు, ప్రయోజనం దృష్ట్యా మరియు ఆస్తిని సంరక్షించుకోవలె నని, మరియు అందువలన అందులోని దరఖాస్తుదారుని తల్లిగా మరియు సన్నిహిత మిత్రురాలుగా ప్రతివాది నెం.4ను దావాలో ప్రాతినిధ్యము కొరకు అనుమతింపబడ వచ్చును, అది అనుమతింపబడినది దానినేసవాలు చేస్తూ ప్రస్తుత రివిజన్ దాఖలైనది.

**5.** ప్రతివాది నెంబరు.4కు, సంరక్షకుడిగా వ్యవరిస్తున్న తండ్రి, మైనరు యొక్క శ్రేయస్సు కాపాడుట కొరకు సకల జాగ్రత్తలు తీసుకున్నట్లు మరియు క్రొత్తగా సంరక్షకుడి నియామకం అవసరంలేదని, ప్రస్తుత సంరక్షకుడిపై, మైనరు శ్రేయస్సుకు వ్యతిరేకంగా ప్రవర్తిసున్నట్లుగా ఎటువంటి ఆరోపణలు లేవని; ఒక సంవత్సరం, తొమ్మిది నెలలు తరువాత దరఖాస్తు వేయబడినదనియుఆయన సవాలు చేయబడిన ఉత్తర్వును రద్దు చేయవలెనని ప్రార్థించెను, అని రివిజన్ పిటిషనరు యొక్క ప్రాజ్ఞులు న్యాయవాది ప్రతివాదన చేసెను.

**6.** ప్రతివాది మైనరైనప్పుడు సిపిసి ఆర్డర్ XXXII రూల్ 3(1) క్రింద ఎటువంటి

వివాదం ఉండరాదు. అతను మైనరు అను వాస్తవము పై సంతృప్తుడై యుండి అటువంటి మైనరుకు చెందు దావాలో సరియైన వ్యక్తిని సంరక్షకునిగా నియమించవలెను. మైనర్ల శ్రేయస్సు కాపాడుటకు, లేక వ్యాజ్యం వేయుటకు సమర్ధతలేని, మతిస్థిమితం లేని వ్యక్తులు లేక వారిని వారు కాపాడుకోలేని వారి కొరకు సి.పి.సి. ఆర్డర్ XXXII క్రింద శాసనము చేయబడినది.

7. అంగీకరించినట్లుగానే, మైనరు యొక్క తండ్రిని సంరక్షకుడిగా కోర్టు నియమించలేదు.ప్రతిపాదింపబడుతున్న సంరక్షకుడు, మైనరు యొక్క ప్రయోజనములుకు ప్రాతినిధ్యం వహించునది సమర్ధుడైన మరియు సరియైన వ్యక్తిఅని తానే సంతృప్తి చెందుట కోర్టు యొక్క బాధ్యత. మైనరుతో కక్షిదారుల బంధత్వముతో సంబంధము లేకుండా సంరక్షకుని నియామకం పరిగణకు మైనరు యొక్క ప్రయోజనమే అతి ముఖ్యమైనది.

8. అసలు వాస్తవమును పేర్కొనకుండా, మొదటి ప్రతివాది వ్రాతపూర్వక వాంగ్మూలము దాఖలు చేసినట్లుగా, దరఖాస్తును బలపర్చుతూ వేసిన ప్రమాణ పత్రములో నిర్ధిష్టమైన ఆరోపణ చేయబడినది మరియు ఆస్తులను బాలుర శ్రేయస్సు కాపాడుట కొరకు, ప్రస్తుత పిటిషనరును మైనరుకు ప్రాతినిధ్యం వహించుటకు అనుమతింపవలెనుతల్లి కనుక రికార్డులో రావడానికి అనుమతించినచో పిల్లల ప్రయోజనము మరియు శ్రేయస్సు కాపాడబడునని ఈ కోర్టు అభిప్రాయ పడుచున్నది.ఖచ్చితంగా, ఆ కారణం మీదనే పిటిషనరును అనుమతించినది మరియు ఆ ఉత్తర్వులో ఈ కోర్టు యొక్క జోక్యము అవసరంలేదు.

**9.** ఆ ప్రకారంగా, సివిల్ రివిజన్ పిటిషన్ కొట్టివేయబడినదిఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులేదు. ఈ రివిజను లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లుఏదైనా ఉంటే మూసివేయబడతాయి.

-----------------------------------

న్యాయమూర్తి కె.సి.భాను

తేదీ: 13.02.2014